# తీరని కోరిక

-ఎ.ఎస్.ఎన్.గుప్త



మోహన్‌రావుగారికి ఎంతోకాలంగా ఒక కోరిక తీరని కోరికగా ఉండిపోయింది. ఎన్నిసార్లు ప్రయత్నించినా, తన భార్య సుజాత సహకరించకపోవటంతో జీవితంలో అన్నీ అనుభవించినా, ఏదో అసంతృప్తి అతడ్ని వెంటాడసాగింది.

ఏదైనా అనుకుంటే అది సాధించే వరకూ నిద్రపోని మనస్తత్వం ఆయనది. అయితే అది ఇంకోటి, ఇంకోటి అయితే ఎలాగోలా సాధించ గలిగేవాడే. కాని ఇది భార్య, ఇష్టా అయిష్టాలతో, సంపూర్ణ సహకారంతో ముడిపడి ఉండటంతో ఆ తీరని కోరిక, అలాగే ఉండిపోతోంది.

పైగా మోహన్‌రావుగారు మంచివాడు, సంస్కారవంతుడు, భార్య అంటే ప్రేమతో పాటు, ఆమెకూడా మనిషే, ఆమెకూ కోరికలు, ఇష్టాయిష్టాలు ఉంటాయని నమ్మటమే కాకుండా, వాటిని గౌరవించేవాడు అవటంతో అతని దాంపత్య జీవితం ఎంతో అన్యోన్యంగా గడిచిపోతోంది.

హాల్లో సోఫాలో కూర్చుని మేగజైన్ తిరగేస్తున్న మోహన్‌రావు గారికి ఈరోజు ఎట్లాగైనా ఆ కోరిక తీర్చుకోవాలనుకున్నాడు.

కాని సుజాతమ్మగారు అతడొచ్చేలోగానే బాత్‌రూమ్‌లోకి దూరి బోల్ట్ బిగించేసుకోవటంతో, నీరుగారిపోయి, సోఫాలో కూలబడిపోయాడు నీరసంతో.

నిస్సత్తువతో సోఫాలో కూలబడిపోయి కళ్ళుమూసుకున్న మోహన్‌రావుగారికి, బాత్‌రూమ్ తలుపు తెరుచుకుంటున్న చప్పుడుకు దిగ్గున కళ్ళు తెరచి అటుగా చూశాడు. ''ఏమండీ! సోపు అయిపోయింది. కొత్తసోప్ తెచ్చివ్వరూ '' అన్నారు తలుపుచాటున నిల్చున్న సుజాతమ్మగారు.

''థాంక్ గాడ్! ఛాన్స్‌మిస్సవ్వలేదు'' అనుకుంటూ లేచి వెళ్ళి హాలు తలుపుగొళ్ళెం పెట్టి సోప్ తీసుకుని ''ఇదిగో'' అని అందిస్తూ, తలుపు నెట్టుకొని, లోనికి చొరబడి బోల్ట్ బిగించాడు.

''అయ్యో! ఏంటిది మీరు?'' అంది కంగారుగా ఆమె.

''ఈరోజు మనిద్దరం సరిగంగ స్నానాలు చేద్దామని....''

''ఏంటండీ రోజు రోజుకు చిన్నపిల్లలై పోతున్నారు. మొన్నకిమొన్న'' ఏదో చెప్పబోయిందామె.

''పిచ్చి సుజా! ఎంత వయసొచ్చినా ఏకాంతంలో భార్యాభర్తలు ఒకరికొకరు చిన్నపిల్లలే.''

''అయినా ఈ వయసులోనా..?''

అంతలో ఆఫీసు నుంచి వచ్చిన మూర్తి 'కాలింగ్ బెల్' ప్రెస్ చేశాడు. అది మోగలేదు. మళ్ళీ మోగించబోతూ ఆరోజు నుంచి సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకూ పవర్‌కట్ సంగతి గుర్తొచ్చి కిటికీలోంచి చూస్తూ కేకేయబోయాడు. ఎవరూ కనిపించకపోవటంతో చుట్టూ తిరిగి పెరటి వైపు వెళ్ళబోతుంటే బాత్‌రూమ్‌కున్న వెంటిలేటర్ గుండా ఏవో మాటలు వినిపించసాగాయి.




అడల్ట్స్ ఓన్లీ!

అప్రయత్నంగా అతని కాళ్ళు ఆగిపోయాయి. సభ్యత కాదనుకుంటూనే చెవులు రిక్కించి వినసాగాడు.

''కోరికకూ వయసుకూ సంబంధం లేదే. కోరిక, ఉత్సాహం, ఓపికా ఉండాలే గాని తొంభై ఏళ్ళ వయసులో కూడా శృంగారాన్ని పండించుకోవచ్చు.''

''ఏమో బాబు నాకు సిగ్గుగా ఉంది. పైగా పిల్లలు వచ్చే వేళయింది. అబ్బాయి ఆఫీసునుంచి వస్తాడు. కోడలు మార్కెట్‌కి వెళ్ళి చాలా సేపయింది.'' అందామె తప్పించుకోజూస్తూ.

''ఇదిగో ఇలాగే ఏదో ఒక వంకతో సంవత్సరంగా తప్పించుకుంటూ వస్తున్నావు. ఇలా ఈ తీరని కోరికతో నేను పోయానంటే, చచ్చి దయ్యమవుతాను'' అన్నాడు బుంగమూతి పెడుతూ.




''అయ్యో! అవేం అపశకునపు మాటలండీ?'' అంది నొచ్చుకుంటూ ఆమె.

''అయితే ఈరోజు సరిగంగ స్నానాలకి ఒప్పుకున్నట్లేనా..'' అన్నాడు ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

''ఏమో బాబు నాకు చచ్చేంత సిగ్గుగా ఉంది.'' అందామె తలవాలిపోతూంటే ఆయన కౌగిలిలో వదిగిపోతూ.

''నా ముందు నీకు సిగ్గెందుకే? నలభై ఏళ్ళుగా కాపురం చేస్తున్నా నాకు నీ దగ్గర తెలీని దేముందని? ఇన్నేళ్ళు గడచినా ఇంకా బిగి సడలని నీ శరీరం నాకు నిత్యం శోభనం నాటి పెళ్ళి కూతురులాగే అనిపిస్తావు'' అన్నాడు ఆమె పెదాలందుకోబోతూ!

ఇక అక్కడ నిలబడటం సభ్యత కాదని, ఎన్నాళ్ళుగానో తీరని కోరికగా ఉన్న తండ్రి కోరికకు అంతరాయం కల్గించ కూడదనుకుని వెనుదిరిగి బయటకెళ్ళిపోయాడు మూర్తి.

''అబ్బ చక్కిలిగిలి..''

''ఇప్పుడు ఈ సోపుతో నీవళ్ళంతా నేను రుద్దుతాను. ఆ తర్వాత నావళ్ళంతా నీవు...''

''అబ్బా!...ఆ...'' ఆమె శరీరంలోని అణువణువునీ మోహన్‌రావు చేతులు స్పృశిస్తుంటే ఆమె శోభనం నాటి పెళ్ళికూతురే అయ్యింది.

కితకితలు, తన్మయత్వపు పులకింతలతో వాళ్ళిద్దరూ తమ వయసూ, పరిసరాలు మరచి, చిన్న పిల్లలైపోయి, షవర్ క్రింద సరిగంగ స్నానాల్నీ, సరససల్లాప, శృంగార రసాభిషిక్తులై చేయసాగారు.

ఇంతలో చీకట్లు ముసురుకోవడం, కరెంట్ రావడం, బయట నుంచి కాలింగ్‌బెల్ మోగుతుండడం అన్నీ ఒక్కసారే జరిగాయి.

లుంగీ చుట్టుకొని, టవల్‌తో తడి తుడుచుకుంటూ వెళ్ళి, తలుపులు తెరిచాడు మోహన్‌రావు. పిల్లలతో పాటు, కోడలు మానస కూడా లోనకొచ్చింది.

తన చేతిలోని బాగ్‌ని ప్రక్కన పడేసి, బాత్‌రూమ్‌లోకి వెళ్ళబోతున్న మానసని, ''లోపల మీ అత్తయ్య స్నానం చేస్తోంది...''అంటూ వారించాడు, కోడలివంక చూడకుండా ఏటో చూస్తూ.

దాంతో మానస తిన్నగా కిచెన్‌లోకి వెళ్ళిపోయింది.

బాత్‌రూమ్‌లోంచి బయటకొచ్చిన సుజాతమ్మ గారి కళ్ళల్లోని గిల్టీనెస్‌ని, ఆమె తలొంచుకుని తిరగటాన్ని బట్టి మానసకి కొంతలో కొంత అర్థమై, తనలో తను నవ్వుకుంది.

''త్వరగా రా మమ్మీ!స్నానం చేసి హోమ్ వర్క్ చేసుకోవాలి!'' అని అరుస్తున్న పిల్లలతో, ''పదండ్రా ఈరోజు మీకు నేను స్నానాలు చేయిస్తా!'' అన్నారు మోహన్‌రావుగారు.

''భలే! భలే!'' అంటూ పిల్లలిద్దరూ బాత్‌రూంలోకి దూరారు.

గిల్టీ ఫీలవుతూ తన ఎదుటపడలేకే తన మామగారు, ఆ రకంగా బాత్‌రూంలోకి దూరారని అర్థమై, వంటపనిలోకి దిగిపోయింది మానస.

★★★

''మనూ, రేపు సెలవు పెడుతున్నా...''

''ఎందుకు?''

''చాలారోజులుగా నాదో కోరిక తీరని కోరికగా ఉండిపోయిందోయ్!''

''ఏంటది?''

''అది...సరిగంగ స్నానాలు''

''తీర్చుకుంటున్న కోరికలు చాలటం లేదా అబ్బాయిగారికి, రోజు రోజుకీ కొత్త కొత్త వింత కోర్కెలు పుట్టుకొస్తున్నాయ్?''

''పిచ్చి మనూ! రోజూ జరిగే రొటీన్ శృంగారంలో వింతేం లేదు. వెరైటీగా, అప్పుడప్పుడు, మరచిపోలేని, మధురానుభూతులున్నప్పుడే, ఏ దాంపత్యమైనా, ఎన్నేళ్ళు గడిచినా నిత్యనూతనంగా ఉంటుంది.''

''అందుకని ఇల్లాంటి తిక్క తిక్క కోరికలు కోరతారా?''

''నీ దృష్టిలో ఇది తిక్క కోరికగా ఉండచ్చు. కాని ఒక్కసారి ఊహించుకో. అదెంత థ్రిల్లింగ్‌గా ఉంటుందో. అలాంటి మధురానుభవాలు, మన అనురాగాన్ని ఎంత పటిష్టం చేస్తాయో? కాబట్టి ప్రతి భార్యాభర్తల మధ్య, కొన్నైనా అల్లాంటి మరచిపోలేని మధురానుభూతులు, సంఘటనలు, అనుభవాలు ఉండాలోయ్!''

''ఇదిగో అల్లాంటివి తీరకనే, పెళ్ళాలు సహకరించకనే, నాలాంటి శ్రీరామచంద్రులు కూడా శ్రీకృష్ణులైపోతున్నారు.''

''ఆ....అన్నీ ఉన్నయ్, తోకొక్కటే తక్కువ అన్నట్లు పేరుకే శ్రీరామచంద్రమూర్తి, చేష్టలన్నీ శ్రీకృష్ణుల వారివే- ఒక్క ఏకపత్నీ వ్రతం తప్ప.'' అయినా ఇదేం కోరికండీ బాబు-ఇద్దరు పిల్లల తండ్రయి ఉండీ?''

''అదిగో అదే మీ ఆడవాళ్ళతో వచ్చిన చిక్కు. ఇద్దరు పిల్లలు పుట్టేయగానే ముసలివాళ్ళయి పోయినట్లుగా ఫీలవుతూ మగాళ్ళను దూర దూరంగా ఉంచేస్తూ...''

## A జోక్స్

**తెలుసు**

''అసలే ఇద్దరూ ఒకరికొకరు కొత్త. కాస్త అర్థం చేస్కుని మసలుకోమ్మా!'' కొత్త పెళ్లి కూతుర్ని శోభనం గదిలోకి పంపుతూ అంది నాయనమ్మ.

''నువ్వేం బెంగ పెట్టుకోకు నాయనమ్మా! కొత్త వాళ్లతో ఎలా మసలుకోవాలో నాకు బాగా తెలుసు!'' ఠక్కున చెప్పింది మనవరాలు.

-తిరుమలరాజు రఘువర్మ (దేవపల్లి)

★★★

**దొంగ**

''దొంగలలో కూడా మంచి రసికులుంటారా? ఎలా చెప్పగలవే?''

''నిన్న సినిమా హాల్లో ఒకడు జాకెట్లో చెయ్యి పెట్టి పర్సుకి బదులు బ్రా కొట్టేశాడే''

-విక్కీ (కరీంనగర్)

''ఇక ఆపండి మహానుభావా! అయినా ఇంత షడన్‌గా మీ బుర్రలోకి ఇల్లాంటి చిలిపి, అల్లరి, తిక్క కోరిక ఎలా పుట్టింది?''

ఇక తప్పదన్నట్లు ఆ సాయంత్రం జరిగినదంతా మెల్లిగా చెప్పేశాడు.

''నిజంగా?''

''నిజంగానే''

''అందుకేనేమోనండి! తలుపు తీయగానే మీ నాన్నగారు, వంటగదిలో అత్తయ్యగారు చాలాసేపు గిల్టీగా ఫీలవుతుండిపోయారు.''

''అయితే నేను రేపు సెలవు పెట్టేయనా?''

''డాడీ! నన్ను సినిమాకి తీసుకెళ్ళరూ?'' అన్నాడు దుప్పటి ముసుగు తీసి బుజ్జి.

''వెధవా నువ్వింకా నిద్దరపోలేదా?''

''సినిమా చూడాలన్న తీరని కోరిక మనసులో ఉంటే, నిద్దరెలా పడుతుంది డాడీ?'' అన్నాడు పండూ ముసుగు తొలగించుకుని.

''ఓరి పండూ నువ్వు కూడా నిద్రపోలేదా?''

మానస వచ్చే నవ్వును బలవంతంగా ఆపుకుంటుండిపోయింది.

''సరే! అలాగే తీసుకెళతాను. పడుకోండి!'' అన్నాడు మూర్తి.

''ప్రేమించుకుందాం కి వెళదాం డాడీ!''

''కాదు, నేను ప్రేమిస్తున్నానుకు వెళదాం!''

''అలాగే, మేట్నీకి ఒకటి, మొదటి ఆటకి ఒకటి మాద్దాం, సరేనా?''

''థాంక్యూ డాడీ! గుడ్‌నైట్'' అంటూ పిల్లలిద్దరూ ముసుగుతన్నారు.

''మాశారా పిల్లలిద్దరూ మీ బుద్ధులే పుణికిపుచ్చుకున్నారు.''

''ఆ..నారక్తమోయ్!''

''అది సరే, రేపు శనివారం హాఫ్ డే కాబట్టి పిల్లలు స్కూలు నుంచి మధ్యాహ్నానికి వస్తారు. మరి అత్తయ్య, మావయ్య గార్లని?''

''అదీ ఆలోచించే పెట్టుకున్నానోయ్! రేపు ఉదయం ఆఫీసుకెళ్ళి సెలవుచీటీ పడేసి, అటు నుంచి అటే ''అన్నమయ్య'' సినిమాకు రెండు టిక్కెట్స్ అడ్వాన్స్ తీసుకుని, ఆటో మాట్లాడి పదకొండు గంటల ఆటకి వాళ్ళని పంపించేస్తా! టోం ట టో య్! ఎలాగుంది మన ప్లాను?''

''ప్లాను బాగానే ఉంది కాని, తిక్క చేష్టలు చేయక బుద్ధిగా పడుకోండి, పిల్లలింకా నిద్రపోలేదు'' అంది మెల్లిగా.

''థాంక్యూ డార్లింగ్!'' అంటూ ఆమె బుగ్గను ముద్దెట్టుకుని బుద్ధిగా పడుకుండిపోయాడు మూర్తి, రేపటిరోజు తీరబోయే తన సరికొత్త తీరని కోరికను మనసులో ఊహించేసుకుంటూ.


అర్ధరాత్రి ఎవరో పిలుస్తూ లేపుతున్నట్లుంటే మెల్లిగా కళ్ళు తెరచి చూశాడు మూర్తి. ఎదురుగ్గా దీన వదనంతో మానస నిలబడి ఉంది.

''ఏమండీ నేను...ఔటాఫ్ డోర్స్'', అంది బాధగా చెప్పలేక చెబుతూ.

ఆమె మాటలకు మూర్ఛపోవడం మూర్తి వంతయింది.

★

**కితకితలు, తన్మయుత్వపు పులకింతలతో వాళ్ళిద్దరూ తమ వయసూ, పరిసరాలు మరచి, చిన్న పిల్లలైపోయి, షవర్ క్రింద సరిగంగ స్నానాల్ని, సరససల్లాప, శృంగార రసాభిషిక్తులై చేయసాగారు. ఇంతలో చీకట్లు ముసురుకోవడం, కరెంట్ రావడం, బయట నుంచి కాలింగ్‌బెల్ మోగుతుండడం అన్నీ ఒక్కసారే జరిగాయి.**

# కేశవర్ధిని...
## పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనె.
అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన
శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్ది చుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగ లాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.




**కేశవర్ధిని**
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్ట్స్ మద్రాసు-600 087